सहकार संरक्षण समिति
సహకార సంరక్షణ సమితి
**Co-operative Movement Protection Council**
STATE CONVENING COMMITTEE, ANDHRA PRADESH
H. No :1-10-134/11(3), Mayur Marg, Begumpet, Hyderabad - 500 016. A.P., Ph : 7768911.

**శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు**
గౌరవ ముఖ్యమంత్రి
ఆంధ్రప్రదేశ్

ఆర్యా !

**విషయము : "సింగిల్ విండో" విధానము విఫలము కావడానికి దారితీసే "సహకార సంస్థల మూసివేత" - కపూర్‌కమిటీ సూచనలను అమలును పూర్తి చేసిన ఆంధ్రప్రదేశ్ - "సింగిల్ విండో" ధ్యేయాలను అమలు చేయడమే నేడు రాష్ట్రము ముందున్న ప్రధాన సమస్య - రైతులను శిక్షించే విధంగా, విధానరహితంగానున్న "సహకార సంస్థల మూసివేత" ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని "సహకార సంరక్షణ సమితి" విజ్ఞప్తి.**

**అభినందనలు :**

వినియోగదారులైన సభ్యుల ఆధిపత్య సహకార వ్యవస్థ అభివృద్ధి చెందుటకు, ప్రధానంగా వ్యవసాయ పరపతి సహకార సంస్థలు ఆర్థికంగా స్వయం సమృద్ధి చెందుటకు, సభ్యులు చురుకుగా సంస్థలలో పాల్గొనునట్లు, సహకార సంస్థలకు స్వయం ప్రతిపత్తి కలిగిస్తూ సంఘాలలో వృత్తి నిపుణత నిర్వాహణకు అవకాశం కల్పిస్తూ నేటి పోటీ మార్కెట్‌లో సహకార వ్యవస్థ పోటీ తత్వాన్ని పెంచుకోవడంలాంటి మార్పులు తెస్తూ గత సంవత్సరము సహకార చట్టము 1964 కు మార్పులు మరియు ఇటీవల ప్రకటించిన రూల్స్ కలిగించాయి. ఇవి పరపతి సహకార సంస్థలకు పునరుజ్జీవం కలిగిస్తాయి. సహకారవాదుల వేదిక "సహకార సంరక్షణ సమితి" తమరి డైనమిక్ నాయకత్వంలో మరియు సహకార వేత్తల, నిపుణుల, ప్రజల అభిప్రాయ సేకరణలను సుదీర్ఘంగా నిర్వహించి చట్టం రూపొందించుటకు కారణభూతులైన సహకార శాఖామాత్యులు శ్రీ చిక్కాల రామచంద్రరావుగారిని అభినందిస్తున్నాము.

నేటి తక్షణ ఏజండా మారిన ఈ సానుకూల మార్పులను అమలు చేసుకోవడముగా ఉండాలి. మారిన చట్టమును అమలు చేసుకోవడంద్వారా నేటి పరపతి వ్యవస్థలో నున్న పలు సమస్యలు పరిష్కరింపబడి సభ్యుల చొరవను పెంచి పరపతి సహకారోద్యమాన్ని అభివృద్ధి దశలో తప్పక తీసుకుపోగలదు. కాగా వీటి అమలు ప్రారంభించకముందే ఆత్మహత్య సదృశ్యంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలను కొన్నింటిని మూసివేసే ప్రతిపాదనలను ప్రభుత్వం ప్రకటించడము సహకార ఉద్యమ అభివృద్ధి అభిలాషలకు, సహకారవేత్తలకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఈ ప్రతిపాదన ఇటీవల వచ్చిన మొత్తం సానుకూల సంస్కరణల ధ్యేయాలను వమ్ము చేసి గ్రామీణ రైతాంగంలో, చేతివృత్తిదారులలో ప్రభుత్వం పట్ల విరక్తిని మరియు వ్యతిరేకతను సృష్టిస్తుంది.

ప్రభుత్వము ప్రకటించిన మూసివేత ప్రతిపాదనలను విశ్లేషిస్తూ మీముందు ఉంచుతున్నాము..తమరు సానుకూలంగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటారని "సహకార సంరక్షణ సమితి" రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ ఆశిస్తుంది.



Scanned by CamScanner

III. 1977, 1987 సంవత్సరాలలో సంఘాలను కుదించినట్లు, నేడు . . .

**1977 :** భారతదేశంలో ఒకే విధమైన ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలుండాలనే జాతీయ విధానంలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ సూచనల మేరకు, స్వయం పోషక సంఘాలుగా రూపొందుటకు మన రాష్ట్రంలో 14,627 గ్రామ సహకార సంఘాలను 6,785 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలుగా మార్చారు. ఇది దేశ వ్యాపితంగా జరిగిన మార్పులో భాగం.

**1987 :** రాష్ట్రంలోగల 6,785 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో 85శాతం స్వయంపోషక సంఘాలుగా అభివృద్ధి చెందలేకపోతున్నాయని 1981 సంవత్సరంలో "శ్రీ బి.కె. రావు కమిటీ" పేర్కొనడం, అంతకుముందే 1977 సంవత్సరంలో "డాక్టర్ ఆర్.కె. హజారియా కమిటీ" స్వల్ప, దీర్ఘకాలిక ఋణ వ్యవస్థలను ఏకీకరణకు సూచనలు ఇవ్వడం, ఈ నేపథ్యంలో ప్రభుత్వము "4 గురు సీనియర్ ఐ.ఏ.ఎస్. అధికారులతో కమిటీ" వేసి, ఈ కమిటీ రాష్ట్రంలో విస్తృతంగా పర్యటించి సూచనలు చేసింది. ఈ కమిటీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బలహీనతలను ఈ విధంగా పేర్కొంది.

1. ఈ సంఘాలు ఆర్థికంగా బలహీనంగా ఉండటంవలన వాటి వ్యాపారాన్ని పెంచుకోలేకపోతున్నాయి.
2. మార్కెటింగ్, వినియోగ సేవలలో సమన్వయం లేకపోవడం.
3. వ్యాపార నిపుణతగల మేనేజర్లను తీసుకోకపోవడం.

ఈ బలహీనతలను అధిగమించడానికి 5 నుండి 10 గ్రామా (10 నుండి 20 వేల జనాభా) లకు ఒక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘమును ఏర్పాటు చేయాలని మరియు స్వల్ప, దీర్ఘకాలిక అప్పులు, వ్యవసాయ ఉత్పాదక సేవలు, మార్కెటింగ్ మరియు బ్యాంకింగ్ సేవలు అన్ని ఒకే గొడుగు క్రింద అందించునట్లు "సింగిల్‌విండో" విధానమును రూపొందించారు. దీనిపై కేంద్ర ప్రభుత్వము "శ్రీ అర్ధనారీశ్వరన్ కమిటీ "ని వేసింది. ఈ కమిటీ రాష్ట్రంలో పర్యటించి "సింగిల్‌విండో" విధానంకు అనుమతినివ్వాలని సూచించింది. ఈ క్రమంలో 6,785 సంఘాలను 4,661 సంఘాలుగా కుదించి సింగిల్ విండో విధానమును 1987 నుండి అమలులోనికి తీసుకురావడం జరిగింది.

**వివరణ :**

కాబట్టి 1977, 1987 సంవత్సరాలలో మాదిరిగా ఇప్పుడూ సహకార సంఘాలను కుదిస్తున్నామని అనడం సహేతుకం కాదు. దీనికి విధాన ఆధారం లేదు. దీనిపై సమగ్ర పరిశీలన జరుగలేదు. కావున ప్రభుత్వము పునసమీక్షించుకుని సంఘాల మూసివేత ప్రక్రియను విరమించుకోవాలని "సహకార సంరక్షణ సమితి" విజ్ఞప్తి చేస్తున్నది.

## మనకు స్పష్టమై ఉండాలి

**సహకార భావన : జన్మభూమి స్ఫూర్తి :**

జన్మభూమి స్ఫూర్తి, సహకార భావనకు విధానానికి ఆధారం. సంఘ సభ్యులు చురుకుగా తమ సంఘ వ్యవహారాలలో పాల్గొనుటే సంఘం అభివృద్ధికి గీటురాయి. ఇందుకు సంఘము అందుబాటులో, దగ్గరలో ఉండటం తప్పనిసరి. కావున "4 గురు సీనియర్ ఐ.ఏ.ఎస్. అధికారుల కమిటి" సూచించిన విధంగా సంఘ విస్తీర్ణము 5 నుండి 10 గ్రామ (10 నుండి 20 వేల జనాభా) లకు మించకుండా ఉండటం మంచిది. ప్రస్తావన సహకార సంస్థల మూసివేత ప్రతిపాదన ఈ సూచనను అతిక్రమిస్తుంది.

**సహకార సంస్థలను మూసివేస్తే జరిగే నష్టాలు :** శ్రీకాకుళం, విజయనగరం, ప్రకాశం, కడప, కర్నూలు, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండ, మరియు వరంగల్ జిల్లాలో వ్యవసాయ సహకార పరపతి వ్యవస్థ విచ్ఛిన్నం అవుతుంది.

సహకార చట్టంలో 116-సి ని తేవడం ద్వారా కార్యదర్శుల సమస్యకు పరిష్కారం కాదని సహకార సంరక్షణ సమితి అభిప్రాయ పడుతుంది.

ధన్యవాదములతో

సహకార ఉద్యమ సేవలో

S. Bhoomaiah

**(సంభారపు భూమయ్య)**

కన్వీనర్

రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ,

**సహకార సంరక్షణ సమితి**



Scanned by CamScanner